GD N No 4513
M

కమ్యూనిస్టులు కాంగ్రెసు
గ్రంథకర్త:- పి. సి. జోసి
వెల- 0-4-0 మాత్రి
దొరుకుస్థలము:-
మూడవ బుక్కుడిపో
సుల్తానుబజారు
హైద్రాబాదుదక్కన్

విడిపత్రిక ౦-౧-౬

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ✻ హైద్రాబాదు దక్కన్ ఆ. శ. ౧౩౬౬ తారణ నం. పుష్య శు 3 (౧౮-౧౨-౧౯౪౪) సోమవారము ✻ సంచిక ౯౭

హిందూస్థానీసైన్యాన్ని గ్రీకుల కాల్చుటకు పంపినారు

ఇంగ్లండులో కూలీవర్గమువారు సభ చేసినారు. అందు ఘాటుఘాటుగా ఉపన్యాసాలు జాడించినారు పేదసేవకరాలైన భారతీదేశముకూడా జ్ఞాపకం చేసుకొని వారు దుఃఖించినారు కాని తీర్మానాలు ముచ్చట వచ్చేవరకు నాయకులు కల్పించుకొని కొట్టివేసినారు. దానిపై సభలోనిపలు తీర్మానం తెచ్చి తమనాయకులనదబాయించి ఒకపెద్ద తీర్మానంచేసినారు కాంగ్రెసు నాయకులను చెరలనుండి వదలిపెట్టవలెనను తీర్మానం తెచ్చినారు.

అంతే గ్రీసులో బ్రిటిషుప్రభుత్వంవారు జోక్యం కలిగించుకొన్నారుకదా. అది తీవ్రవిమర్శకు వచ్చింది గ్రీసులో రెండుపార్టీ లేర్పడినవి. ఒకటి రాజుకావలెనంటుంది ఇంకొకటి కామ్రేడ్ల పార్టీ అది ప్రజాప్రాబల్యమంటుంది చర్చిల్ గారు రాజపార్టీ పక్షం వహించి కమ్యూనిస్టుపార్టీని తుపాకులతో కాల్చి చినాడు ఎందుకయ్యాఅంటే దేశం అరాచకమౌతుంది వారు అల్లరి చేసినారు అల్లరులను విబుద్ధిమంతుడైనా సహించునా అని సమాధానమిచ్చినారు గ్రీసులో కమ్యూనిస్టు వర్గంపై తుపాకులు పేల్చి చంపేందుకు హిందూస్థానీ సిపాయీలే తగుదురని బ్రిటిషు ప్రభుత్వంవారు కొన్నిదళాలను పంపినారు అందుపై సభలో అనేకులు బయలుదేరినారు స్వరాజ్య భవనంనుండి ఒక ప్రకటన వెలువడింది హిందూస్థానీ సైన్యాలు నాజీలను ఫాసిస్టులను ప్రతిఘటించుటకే వాడవలసినదిఇతర దేశములలోనిపార్టీలలో పక్షంవహించి మా సిపాయీలతో విరుద్ధపార్టీ వారిని కాల్పించుట ఘోరం అనిచే ముప్పుకోము అని అన్నారు ఇంగ్లండులోని పలుపురుకూడా ఆక్షేపణలు చేసినారు. గ్రీసు విషయములో పార్లమెంటులో కూడా మాటిమాటికి చరలు జరుగుచున్నవి చర్చిలుగారు సమాధాన మిస్తూవుంటే కూలీలు లేచి వారిమాటలు వినిపించుకోలేదు చర్చిల్ గారికి కోపంవచ్చింది నేను గ్రీసులో జోక్యం కలిగించుకొంటాను ఆచర్య యిదివరకే జరిగింది మీకిష్టంలేకుంటే అట్లు తీర్మానం చేసి నన్ను తొలగించవచ్చును అని పార్లమెంటును దబాయించినారు.

బర్మాకు స్వాతంత్ర్యమట!

బర్మాను జపాను నుండి గెలిచిదానికిక్రమంగా స్వాతంత్ర్య మిస్తామని ఇంగ్లీషు ప్రభుత్వమంటుంది ఎప్పుడయ్యా అంటే స్పష్టము చేయలేదు. ఆస్వాతంత్ర్యం నగముపాలిశా మంపూర్ణమా? ఎట్లాంటిదంటే దానిస్పష్టం చేయలేదు. ఇకఇండియా మంత్రిశేఖరులగు అమెరీగారిని పార్లమెంటులోకొందరు సభ్యులుఅడిగినఅడిగిన ప్రశ్నలకు ఈ దబాయింపు జవాబులే ప్రసాదించారు.

"పరిస్థితులు బాగుపడిన వెంటనే మేము బర్మాకు స్వతంత్ర మర్యాదనిచ్చుటకు సిద్ధముగానుంటాము అని మాట యిచ్చినాముకదయ్యా" అని అన్నారు.

ఎన్ని మాటలు తిరిచి అడిగినా ఈమూలార్థమునకు మించినవాగ్దానాలు మా రేమిన్నీ చేయలేదు చీనాలో శాస్త్రపరిస్థితి ముఖ్యమైనది వచ్చిందని అంటున్నారు జపానువారేమో క్వాంటానును వదలి దక్షిణాభిముఖులై పోతున్నారట చీనాపరిస్థితులను గూర్చి చాంగ్కేషేకుగారు ఒకప్రకటన చేసినారు చీనాలోని ప్రభుత్వమే అని అన్నారు. మిత్రమండలివారి యుద్ధసహాయం చీనాకింకా చాలదని తెలిసి వారు కమ్యూనిస్టులతో కాని ఏపార్టీవారితో కాని దేశానికిగాను తాను సంప్రతింపులు చేసుకొనుటకు సిద్ధమేఅనిఅన్నారు.

జర్మనులఖూనీ

ఇంగ్లీషు సేన నిర్వైన మాంగమరీగారలు ప్రత్యేకముగా ఇట్లన్నారు.

ఐదువేల మధ్యంలో ఉండే జర్మనులయావత్తు అంతా ఘోరమైనవారు. వారినివరుసబెట్టి తలలు నరికి పారవేయవలెను.

జపాను నావను గురించి యిట్లన్నారు. జపానునౌకలనంతా ముంచి పారవేయవలెను.

✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻

చర్చిల్ గారిక దయ చేయవచ్చు!!

జగత్ప్రసిద్ధ ఆంగ్ల రచయితయగు హెచ్. జి. వెల్సుగారు చర్చిల్ మహా ప్రధాని పదవిను గూర్చి ఇట్లుఘోషించినారు.

"చర్చిల్ పరిజ్ఞానమంతా ఇండియాలో సిపాయీలలోను దక్షిణాఫ్రికాలోని తిరుగుబాటు లోను తల్లి యింట్లో ధనికులైన కన్సర్వేటివ్ వర్గమువారి ఇండ్లలోను సముకూర్చుకొన్నట్టిదానం మన అదంతా అనుకూల నీయమైన అడ్డాదిడ్డి అభ్రంశపు కంగాగా ఉన్నది

తనకు విస్తృత ధీశక్తిగాని శాస్త్రీయ సారస్వత పరిజ్ఞానముకన్నట్లుగాని ఎన్నడున్నూ నిరూపించి కొని యుండలేదు. సమకాలిక సామాజిక జాతిశాస్త్రములందు అతడు మార్పుచెందుట సుస్పష్టము

అతని అవసరం తీరిపోయింది తొందరగా విరమించుకొంటే బాగుంటుంది లేక తే అతనికి మనము ఋణపడినామన్న మాట మరచిపోతాం ఇప్పుడే వారు దయచేసి వలెనని కోరుతాము మనకు అపకీర్తి తెచ్చేదానికంటే ముందుగానే మన కోరికన్నూ తన కోరికన్నూ పోతేనేమంచిది ప్రపంచములోని రాజ చిహ్నాలన్నీ తన వెంటనే తీసుకొనిపోతే ప్రపంచ భావి పరిస్థితిక మరీమంచిదిగా ఉంటుంది.

ఈ విషయం చాలా అర్జంట్!!

✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻

బందరును హైదారాబాదుకియ్యవలెను

తెనుగుమీజాన్ దుఃఖం

గత వారము హైద్రాబాదు నుండి వెలువడు తెనుగు మీజాన్ దిన పత్రిక వైస్రాయిగారి హైద్రాబాదు విందు ఉపన్యాసంపై విమర్శిస్తూ ఆయనయుపన్యాసం చాలా అసంతృప్తి కరంగా ఉందని విమర్శించెను. ఎందు కంటే హైద్రాబాదు సేవలకు బ్రిటిషువారు మచిలీపట్నం (బందరు) ఓడ రేవును హైద్రాబాదుకు ఇచ్చివేస్తామని చెప్తారని తలచియుంటే ఆమాట యేమిన్నీ చెప్పకపోయెనే అనిచాలా దుఃఖించి తన దుఃఖాన్ని ప్రకటించినది.

✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻

హిందూస్తానీ రైతు ఘోరంగా కష్టపడేనాడు

బ్రిటిషు సేనాపతియగు సర్ క్లాడ్ ఆకిన్లెకుగారు అట్లన్నారు ఇండియాలోని చాలా బీదవారుకూడా యుద్ధ భారాన్ని మోసినారు. హిందూస్తానీ రైతులు విగిలేదేచాలా వృద్ధి పాటిని అట్టి రైతులంతా తమ సుఖాలను బలియిచ్చి ధనసహాయం యిచ్చేవలసినదని ఆజ్ఞాపించినారు ఇతర దేశాలలోని రైతుల వీరితో పోల్చితేవారు చాలాసుఖంగా ఉన్నారు అట్టివారికంటే వీరి యొక్క త్యాగం చేసినారు

✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻

దేశరోగానికి వైస్రాయిగారి పాతచిట్కా

హైద్రాబాదునుండి సేరుగా విమానంపై తిరిగి భవాల్ వేవెల్ వైస్రాయిగారు కలకత్తాలోదిగి అక్కడ కామర్సు చేంబరులో ఉపన్యాసంచేసిరి. అందు వారిట్లనిరి.

హిందూస్థాన రాజకీయవైద్యులు రాజకీయరోగాన్ని సరిగా అర్థంచేసుకోకుండా ఇంకా పాతి స్థానములే శస్త్రచికిత్స కావలెనని పెనగులాడుతూవుంటే వారు గొప్ప సదవకాశాన్ని పోగొట్టుకుంటున్నారు. ఇండియాకున్నబిటనుకను భావ భేదాలింతగాఉన్న నరిచేయ అనుకోను. పాతకప్పను మందువేసుకొని వాటిపైననేవిమర్శచేయుటతగదు. మనంకలిసి పనిచేయవలెను. ఈదేశానికి పట్టినరోగం కుదురవలెనంటే మొదలు బ్రిటనుపై విశ్వాసం కుదురవలెను.

ఇప్పుడు మనకు ఇండియాలో జాతీయప్రభుత్వముండ లేదున్నదికదా! ఎక్స్కూటివు మంత్రులు హిందూస్థానీలేనుమా!! వారికెంతకట్టినా వారు బలే మంచిపని చేస్తున్నారు వీరు యుద్ధాన్కి మంచి సేవ చేస్తున్నారు సేనానులంతా వీరిసేవను మెచ్చుకొన్నారు

యుద్ధ కాలంలో ఏమిన్నీ రాజకీయమార్పు కాదేగనం. ఏమితర జాతీయపక్షంవచ్చినా జాతీ నాటిమాటలతో కాక అక్షరాలా యుద్ధసేవ సంపూర్ణంగా చేయవలసి యుంటుంది మీలో చాలా సమాధానము పడేవారు కాని గాంధీజీ క్షేమం భగ్నమగుట తెలుసుకుంది.

దేశంలో బియ్యం చాలా కొరవడి యున్నది గోధుమలు తినే వారు పూర్తిగా ఒటి సేకరణలో బియ్యం తినరాదు. బెంగాలు ఇక్కడ కొంతకుదుట్టుకున్నది కాని మదరాసు రాజధానిలో కొంచమందకంతింది.

ఇండియా యుద్ధంమూలాన ఇంగ్లండు అప్పుపడింది ఆఋణాన్ని తీర్చుతుంది కాని దెట్లుతీర్చుతుందో అది మనము ఆలోచించవలెను

గోలకొండపత్రిక

తారణనం॥ పుష్య శు॥ ౩ సోమవారము

వైస్రాయి భాషణాలు

శ్రీ శ్రీ శ్రీ తత్రభవానులైన (His Excellency) వేవెల్ ప్రభువులుంగారు హైదరాబాదును విచ్చేసియుండిరి. వారి కిచ్చిన విందులో మ. ఘ. వ. నిజాంగారు హైదరాబాదు యుద్ధకృషిని ప్రధానముగా వెల్లడించిరి. తత్రభవానులు ప్రత్యుత్తరమిచ్చిరి.

ఆ ప్రత్యుత్తరము ఏమీ తృప్తికరముగా లేదని మీజాన్ పత్రికా వ్రాయుచున్నా, కొన్ని ఉర్దూ పత్రికలున్నూ వాపోయినవి. హైదరాబాదు ఇంతగా త్యాగముచేసి యుద్ధసహాయం చేస్తే హైదరాబాదుకుగాను మచిలీబందరు పట్టణమంతా ఇచ్చినాముతీసుకో. బందరుకు పోయ్యే రయిలుదారిని (కారిడర్‌గా) ఇచ్చివేసినాము. బీరారు యథార్థముగా మీకు వశపరచినాము. ఇంకా యితర ప్రదేశాలను మీకుచారిత్రకంగా హక్కుండేవి ఇచ్చివేస్తాము. అని అనకపోయిరికదా అని చాలా విచారపడినారు. మన ప్రభుత్వమువారు బీరారును కోరియుండిరి. కాని మచిలీబందరును కోరినారో లేదో తెలియదు. అయితే రాయలసీమను బ్రిటిషువారు ఇస్తామంటేమాకేమీ వద్దయ్యా అని నిరాకరించినారని స్పష్టముగా ౧౯౩౦ నాటి దేశీసంస్థాన విచారణసమితివారి నివేదికలో ప్రకటించినారు.

ఈ విషయాలిట్లుండనీ. వైస్రాయిగారు చెప్పినిమాటలనుగూర్చి చర్చించితే ఏంఫలంకే వారు చెప్పినమాటలలో కొన్నింటిని యిందు పాఠకులకు స్పష్టపరచుచున్నాము. తత్రభవానులు పెద్ద పెద్ద రాజ్యాలవిషయములో చెప్పినప్పుడు వ్యాసంరాసి చదివినట్లుగా విపులీకరించి చెప్పరు. మన పాతకాలపు ఋషులవలె సూత్రప్రాయంగా చెప్పుతారు. అసూత్రాలపై పత్రికలవారు దేశనాయకులు భాష్యాలుచేయవలసియుంటుంది. సూత్రాలకు కొన్ని మారులు రెండర్థాలు రావచ్చును. "వృత్రో న వృత్రో" అని యెరుకలి సూత్రమువలె "న"కారమను ఫలితమును బట్టి ఏదికాన్నా అన్వయముచేసు కోవచ్చును.

మన హైదరాబాదు నగరములో తత్రభవానులు ఎన్నోసూత్రాలు తమ భోజనోపన్యాసములో వెల్లడించినారు అందు మూడు సూత్రాలు భాష్యాపేక్షతో నున్నందున మేము వాటిని తెలుపుచున్నాము.

సూత్రం ఒకటి—"మీ ప్రభుత్వములో ఆదాయంపన్ను లేదు. దాని స్థానములో "బలవంతపు సర్కారీ అప్పు" Compulsory Saving Scheme) ను ఏర్పాటుచేసినారు. అదెట్లు ఫలవంతమగునో చూడగోరుదును" మన బజెటులోకూడా ఈ బలవంతపు ధన సమర్పణము ఆదాయంపన్ను స్థానములో ఏర్పాటు చేసినామని వ్రాసినారు. ఆదాయంపన్ను అయితే వసూలైనది వాపసురాదు. ఈ బలవంతపు సేవింగు ప్రణాళికలో సర్కారు కిచ్చిన పైకం వాపసు యిస్తామన్నారు. అట్లైతే ఆదాయంపన్నుతో ఎట్లుపోల్చ వీలగును బలవంతపు స్కీములో [illegible]

తక్కువ ఇచ్చుటచేత అందుపై సర్కారువారికి మరి ౨ రూపాయలు యుద్ధంబాండులకు డివచ్చునుగాన అదే ఆదాయంపన్ను అనుకోన్నా లేమో. మరియు ఇప్పుడు ఎవరెవ్వరికెంత ఆదాయమో దాన్ని నిర్ణయించుపద్ధతి ఏర్పడును, అది ఆదాయంపన్నుకు అనుకూల పరిస్థితియగును.

సూత్రము రెండు... "జాగీర్దారులు తమ జాగీర్లలో ఉండి తమ ప్రజల మేలుకొరకేదో కొంత మంచిపని చేయుచుండునట్లు ఫర్మానిచ్చినట్లు విన్నాను. ఈకాలపరిస్థితిలో ఎంత గొప్పవారైనా సరే యెవరినుండి తమ జీవనాలు గడుపుకొనుచున్నారో వారికి కొంతయైనా సేవ చేయకుండా ఉండజాలరు." ఇది మంచిసూత్రము. మన జాగీర్దారులు గమనింపవలెను. దీనిపయి యెక్కువ వ్యాఖ్య ఇప్పుడనవసరము.

సూత్రం మూడు—"దేశీసంస్థానాలవారు హిందూస్థాన రాజ్యాంగములో తమ విధిని చక్కగా నెరవేర్చవలసినచో వారు తమ తమ సంస్థానాలలో ఉత్తమ మయినట్టి శాధ్యతాయుత ప్రభుత్వాలను స్థాపించవలెను. అట్టి అభివృద్ధిలో ప్రధాన సంస్థానమగు హైదరాబాదు అగ్రస్థానము వహించుట అర్హమయియుండును."

ఈవాక్యాల ప్రాముఖ్యమును బట్టి తెలంగీకరిణములో ఏమయినా లోటు పాటులుండునేమో యని మూలమునే ఇందు రికార్డు చేసియుంచుట భావ్యము.

"It is obvious that if the Indian states are to play their proper part in the future Indian polity, they must develop healthy and vigorous constitutional governments in their own territories. In such development, it would be fitting if Hyderabad as a priemier state gave the lead."

పై వాక్యాలలో కాన్‌స్టిట్యూషనల్ ప్రభుత్వమంటే యేమో యిప్పుడు వివరించుటకు వీలులేదు. అది పెద్దవిషయం. దాన్నిగూర్చి ప్రత్యేకముగా వివరించి వ్రాయవలసియుండును. ఇప్పుడు టూకీగా దాని స్వరూపం తెలుపుదుము. దానికి నియమబద్ధమగు ప్రభుత్వమని అర్థము చెప్పవచ్చును. దానికి సంబంధించిన శాసనమొకటి యుండును. దానిని నియమబద్ధశాసనమని యందురు. ప్రభుత్వపద్ధతులను ఆప్రభుత్వము యొక్క ప్రధాన నియమములను (fundamental principles) తెలుపునట్టిది నియమశాసనం. ఇంగ్లీషులో రాజనీతినిగూర్చి గ్రంథాలువ్రాసిన లూయీ (Lewis) అనువారు దాని నిట్లు నిర్వచించియున్నారు.

"It is the arrangement and distribution of the sovereign powers in the Community or form of a Government"

"ప్రభుత్వానికొక స్వరూపమునిచ్చి లేక ప్రజాసంఘములో రాజ్యాధికారాలను ఆనుకూల్యపరచి నిర్మాణము చేయుటయే నియమబద్ధ ప్రభుత్వము"

ఇప్పుడు ఇంగ్లాండులోని ప్రభుత్వాన్ని కాన్‌స్టిట్యూషనల్ ప్రభుత్వమం[illegible]

ట్లులే ఇస్తున్నారు. [illegible]

సారస్వత పరిషత్సభలు.

ఓరుగల్లు (ఆంధ్రనగరము) లో ౨౮, ౨౯, ౩౦, డిసెంబరు తేదీలలో ని.రా. ఆంధ్ర సారస్వతపరిషత్తువారు ద్వితీయ మహాసభను చేస్తున్నారు. ఆసందర్భమున జరుగు వివిధశాఖాసభలనుగూర్చి కార్యదర్శి ప్రకటన ఇదివరకే వెలువడినది. దాన్నిబట్టి అదొక చిన్న ప్రాచ్య మహాసభ (Oriental Conference) అవుతున్నదన్నమాట. ఓవిసమ్మేళనము ఓరుగంటి కోటలోనే ప్రతాపరుద్రుని దర్బారులోనే జరుగుచున్నది. ఇది అపూర్వమైన విజ్ఞాన ప్రదమగు మహాసభ ఈసభతోపాటు తందాన కథలు కూడా రాత్రికాలమందేర్పాటు చేయుచున్నారు. చారిత్రక స్థలములు చూచుటయే కాక మానాభాషావిజ్ఞాన ప్రదమగు వివిధవిషయములను విని ఆనందించుట ఒక్కమారుగా సమకూరును. తెలంగాణాలోని అన్ని ప్రాంతాలవారున్నూ ఎక్కువ సంఖ్యలో అందు పాల్గొని భాషాసేవ చేసినవారగుదురు గాక.

ఆలోని ప్రభుత్వాలన్నింటికినీ అదేపేరు వర్తించునుఅని మనమూహ్యాలముగా గ్రహించివేచాలును. నియమబద్ధవ్యతిరేకముగా ఇంగ్లండులో యేదయిన చిత్తుశాసనం ప్రవేశపెట్టితే అది (Unconstitutional) అది నియమబద్ధ వ్యతిరిక్తమయినదని గోలపెట్తారు.

నియమబద్ధ ప్రభుత్వానికి కొన్ని ముఖ్యాంగము లున్నవని రాజకీయ శాస్త్రకారులు నిర్ణయించినారు. అందు ముఖ్యమయినవేమనగా

౧. ప్రాథమిక స్వత్వములసంస్థాపనము
౨. ప్రభుత్వ నిర్మాణనియమములు
౩. ప్రభుత్వ నియమ నిర్మాణములలో ప్రజాబాహుళ్యానికి అసంతృప్తి కలిగితే అందు మార్పులు చేయుట

ఇప్పటికి ఈ నిర్వచన మింతమాత్రముచాలును- ఇంతలో దేశీరాజ్యాలలో నియమబద్ధ ప్రభుత్వాలు స్థాపనకావలెనని తత్రభవానులు చెప్పిపోయినారు. ఇకముందు ఏమేమి మార్పులు జరుగునో ప్రజలు నిరీక్షించుచుండ గలరు.

జోగిపేటలో చెడుదృక్పథమెవరిది

ఒక విలేఖరి రహబరే దక్కన్ [illegible] క్రమములో జోగిపేటలో "దుష్ట దృక్పథము" అను శీర్షిక క్రింద వ్రాసినదానియందు దసరా ఊరేగింపు [illegible] జరిగినాది గాని రాత్రులందు [illegible] పూరితమైన జయకారములు పల్లెలయందు భయంకర ఆహ్వానాలు ప్రయోగించబడుచు జరుగుచున్నవి- [illegible] పురికొల్పుట స్థానికయిత్తెహాదుల్ [illegible] చేయుచున్నారనీ [illegible] ఈ వార్తలు హిందువుల వైపునకు చూపుచున్నవి. ఆ వార్త నిరాధారము అబద్ధము- స్థానిక ప్రభుత్వోద్యోగులను పురికొల్పునట్టి పన్నుగడగా కనిపించుచున్నది- అందు వ్రాసిన ప్రకారము [illegible] కారములు [illegible] దుష్ట ప్రచారములను వ్యాపింపజేయుచూ లేదు, అది పై విలేఖరు సందర్భాన [illegible] క్రొత్తగా జండా యెత్తుచు [illegible] దాన్ని ప్రభుత్వం విచారించవలసియుండును, పై ఆహ్వాన వార్తయందలి అసత్య ప్రచారమును రూపుమాపుటకు ఈ ప్రకటన [illegible]

ఆంధ్రవిద్యార్థి

[illegible]

విజ్ఞానవర్ధని

● పురుషుడేకపత్నీ వ్రతుడు కాడు-

ప్రపంచములోని మానవ సంఘం ఒక్క పురుషునికి ఒక్క భార్య అను నియమము [illegible] వచ్చినది కాని మానవ ప్రకృతి దాన్ని ఉల్లంఘించుచునే వచ్చినది ఒక కృష్ణసారము ౨ వరకు జింకలు ఒక యూథపతి ౫౦ వరకు ఆడ [illegible] ఇది ప్రకృతి ధర్మము, ఏకపత్నీ నియమ [illegible] ప్రతి దేశములో పురుషులు వ్యభిచరించినారు. [illegible] బహు భార్యాలో [illegible] మానవులలో పశుప్రేమ, వ్యాపార ప్రేమ, పవిత్రప్రేమ [illegible] ఆటవికులలోను, ధనికులలోను పశుప్రేమ యెక్కువ. వ్యాపార ప్రేమ ఆఫ్రికా [illegible] నీగ్రో ధనికుడు [illegible] భార్యలను చేసుకొనును-వారు కూలినాలిచేసి అతన్ని పోషింతురు పవిత్ర ప్రేమ లోకములో అరుదు,

జపానులో తల్లి దండ్రులు తమ బిడ్డలను కొన్ని రోజుల కాలుతో వ్యభిచారాని కర్పింతురు తర్వాత వారికి పెండ్లి చేయవచ్చును- అట్టిస్త్రీలు సంఘములో దూషితలు కారు-

అబిసీనియాలో స్త్రీకి భర్తయున్నను దాని యిష్టము వచ్చిన వారిని పొందవచ్చును-

● ౨౦౦౦ మైళ్ళ గోడ-

క్రీస్తునకు పూర్వము ౨౦౦ ఏండ్లనాడు అనగా నేటికి ఇంచుమించు ౨౨౦౦ ఏండ్ల క్రింద చీనాదేశమువారు తమదేశములోనికి శత్రురాజులు చొరబడకుండా ఒక పెద్దగోడను నిర్మించిరి ఆగోడ వంకరటింకరగా వంపులుతిరుగుచూ కట్టబడినది వంపులుకూడా లెక్కించితే అది ౨౦౦౦ మైళ్ల పొడవు అగును, అది ౨౫ అడుగుల వెడల్పున కట్టబడినది- ఎత్తులో కొన్ని తావులలో ౧౫ అడుగులున్నది- మరికొన్ని తావులలో ౩౦ అడుగుల యెత్తున్నది-

తైతక్కలకు ౨౦ వేలు స్వాహా

సికింద్రాబాదులో రెండు వారాలనాడు మాచిర్ల శివచిదంబరయ్య గారు అనే వైశ్యరత్నము ఈయుద్ధములో రగు వ్యాపారములో లక్షలు గడించినవారు తనకుమారుని వివాహం చేసిరి కన్యక మస్త్యాల శంకరయ్య శెట్టిగారి కూతురు కన్యాదాత ౩౦ వేలరూపాయీలు పోసి అల్లుని కొనుగోలుచేసి తన కూతురుకు వివాహముచేసి పంపిరి,

శ్రీ మాచర్లవారికి ఈకాన్కామునకు వచ్చినది మాటలలో మాటుకున్న లక్షలు ఒకరిక్కమాట్లు తూగేను ఉన్నవి పైగా ౩౦ వేలు వరదక్షిణ అతన్ని [illegible] హిందూస్థానములో నాలుగు మూలలలో సుప్రసిద్ధ టాకీలలో నటించినతారా జువ్వలను పిలిపించినారు తక్కరంభా తిలోత్తమ [illegible] టాకీ తారలకు పసందుజేసి ఒకరికి ౨౫౦౦ రూపాయలు ఒకరికి ౧౦౦౦ రూ యీవిధంగా [illegible] ఇచ్చివేసినారు వారికి ఫస్టు క్లాసు చార్జిలిచ్చినారు వారివెంట వచ్చు నట భటగాయక [illegible] కూడా పిలిపించినారు ఈ అపూర్వనటీ సమ్మేళనముసు ఇంగ్లీషులో [illegible] అని అంటారు అట్టి ధగధగిత చంద్రకళాకాంతి [illegible] పాతము [illegible] చిల్లర పల్లర [illegible] నారీమణులుగా [illegible] నిర్ణయించిరి మొత్తం పై ఆనాటి సంగీతానికి ౩౦౦౦౦ రూపాయీలు వ్యయమైనవి

[illegible] ఇంత ఖాతరు [illegible] శ్రీ శ్రేష్ఠిగారు [illegible] సికింద్రాబాదులో ఎన్నియో విద్యాసంస్థలు ద్రవ్యసహాయం లేక అవస్థ పడుచున్నవి వాటికేమైన సహాయమయ్యెనా? సికింద్రాబాదులోనే ఎన్ని గ్రంథాలయములున్నవి వాటినడిగినారా? సికింద్రాబాదులోనే [illegible] ఉన్నారు వారికేమైనా యిచ్చిరా? మన ఆంధ్రుల సంస్థ లెన్ని లేవు [illegible] సహాయం జేసిన యెడలుండదును? ఈ ౩౦ వేలతో వచ్చు ఆదాయముతో శాశ్వతంగా ఒక్క [illegible] టూకీపాటలపై [illegible] లాటివరిపాటి?

వైశ్య విద్యార్థులకు వైశ్యహాస్టలులకు [illegible] చెయ్యరాదా? [illegible] ప్రజాభిప్రాయం [illegible] ప్రతిష్ఠ [illegible]

(ఒక వైశ్యుడు)

హైదరాబాదు [illegible] పుత్రికావివాహసందర్భమున శ్రీ [illegible] విజ్ఞానవర్ధనీ [illegible] (౧౦) [illegible]

[illegible]

లోకల్ ఫండుభావి

యెల్లంకేట

మహబూబాబాద్ తాలూకా యెల్లంకేట గ్రామంలో రెండు సంవత్సరముల క్రిందట ప్రజల ఉపయోగార్థము లోకల్ ఫండువారు ఒక భావి త్రవ్వ [illegible] గుత్తాయిచ్చియుండిరి వారు ఆదే సంవత్సరము ఒక గుంటను మాత్రము త్రవ్వి కొంతరాయి తోడించి పోయినారు- ఇంతవరకు ఆ భావియొక్క అతీగతి విచారించినవారు లేరు గత వేసవిలో మంచినీళ్ళకు గ్రామవాసులు చాలా ఇబ్బందులపాలైరి- వచ్చే వేసవి వరకైనా లోకల్ ఫండువారు దయచేసి భావి తయారు చేయించిన యెడల ప్రజలు కష్టములు గట్టెక్కగలవు

నీలికుర్తి రోడ్డు

మహబూబాబాదు తాలూకా నీలికుర్తి గ్రామమునకు ౧౩౫౮ ఫసలీలో అప్పటి వరంగల్ జిల్లా కలెక్టరుగారగు మహబూబ్ నాథ్ గారు ఒక మకాములో [illegible] విచారణ [illegible] గ్రామప్రజల కష్టములు విచారించి ఖమ్మం వరంగల్లు రోడ్డునుండి ఆ గ్రామము వరకు ఒక రోడ్డు నిర్మించుటకు మంజూరి యిచ్చిరి కాని లోకల్ ఫండువారు కాంట్రాక్టరు [illegible] యిచ్చిరి ఆయన రెండు పాంపహాడులతో రెండు ఫర్లాంగులు రోడ్డుఆకారము చూపి [illegible] కొందరు [illegible] యివ్వలేదని అను కొన్నారు రోడ్డునుండి గ్రామములోనికి బాట లేక ప్రజలు చాలా కష్టపడుచున్నారు లోకల్ ఫండువారు [illegible] రోడ్డువేయుంచి ప్రజలకష్టములు తొలగించవలెను

నాగభూషణరావు

గౌ॥ ఖుస్రూజంగు విరమించుట

మ. ఘ. వ. నిజాంగారు ౧౧ బహమనునాటి నూతన [illegible] ఇట్లు లిఖించినారు-

ఇతని నియామిక కాలం ౫ ఏండ్లు కాలం ౧౯౪౪ డిసెంబరులో అంతమగుచున్నది, కాన ౧ జనవరి ౪౫ నుండి ఇతడు "రిటైర్" అగును మరియు "ఆర్మీ" పోర్టు ఫోలియో కొంతకాలము వరకు (అనగా ఆ పదవి మంత్రి నియామకమగువరకు ప్రధానమంత్రి)

(అనగా "ప్రెసిడెంట్ కౌన్సిల్") ఆధీనములో ఉ దగలదు- పరిపాలకుడు మరియు అతని గవర్నమెంటు ఖుస్రూజంగు సేవలను ప్రశంసాదృష్టితో పరికించు చున్నారు.

సింధులో మత స్వేచ్ఛ పోయింది పత్రికా స్వేచ్ఛ పరమపదించింది

సింధుప్రభుత్వం సత్యార్థప్రకాశ పై అంకుశం పెట్టి మతస్వాతంత్ర్యాన్ని హరించివేసింది ఈవరకు [illegible] పత్రికలు పున్రస్థ [illegible] బాక్సిత్ [illegible] [illegible]

౧౨వ నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ, ఖమ్మంమెట్టు

[illegible] నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ [illegible] ఖమ్మంమెట్టులో [illegible] జరుగనున్నది.

[illegible] ఆంధ్ర మహాసభ [illegible] ఆంధ్రోద్యమము [illegible] మహాసభ [illegible]

[illegible]

తాత్కాలిక ఆహ్వానసంఘము

[illegible]

గౌ: కా: [illegible] ప్ర: కా: [illegible]

[illegible]

నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

వార్షికోత్సవము

[illegible] 30 డిసెంబర్ [illegible] జరుపవలెనని [illegible]

[illegible]

కవి సమ్మేళన కార్యదర్శి

[illegible]

c/o శ్రీ [illegible]

హన్మకొండ.

[illegible] కలిసినారు.

[illegible]

...

మహాత్మా గాంధీగారు [illegible]

...

[illegible]

...

[illegible] అఖిల భారత [illegible] డిసెంబరు [illegible] డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీగారు [illegible] వహింతురు.

[illegible] ప్రార్థించుచున్నారు.

ప్రజా విద్యామహాసభా తీర్మానములు

[illegible] హైదరాబాదు ప్రజా విద్యా మహాసభ వారు ఈ క్రింది తీర్మానములను ఆమోదించిరి.

౧ [illegible] హైదరాబాదు ప్రభుత్వమువారు [illegible]

[illegible]

౨ [illegible]

౩ [illegible]

౪ [illegible]

౫ [illegible]

౬ [illegible]

౭ [illegible]

౮ [illegible]

౯ [illegible]

౧౦ [illegible]

౧౧ [illegible]

౧౨ [illegible]

౧౩ [illegible]

౧౪ [illegible]

౧౫ [illegible]

సందిగ్ధస్థానము

శిలాశాసనము

దేవయాజి చెట్టి శాసనము

సంస్కృతాంధ్ర విద్యార్థిసంఘము

శివశం జగన్నాథం

౨ వ విధ్వంసక బాంబు

దీని మహత్త్వం — దీని వైచిత్ర్యము

పూర్వం హిందువులు నారాయణాస్త్రం, బ్రహ్మాస్త్రం అని యేమేమో ప్రయోగించిరట. అది పురాణాలమచ్చట్లు ఇప్పుడు జర్మనులు చిత్రవిచిత్రములగు మారణాస్త్రములను కనిపెట్టుతున్నారు. "వి. అస్త్రము" అని ఒకదానికి పేరుపెట్టినారు. వి అంటే పగ అని అర్థం చెప్పినారు. వి-౧అను విధ్వంసక బాంబును ఇంగ్లండుపై ప్రయోగిస్తున్నారు, ప్రయోగించిన కొన్నిదినాలకువారి మనకు తెలిసినది. ఇప్పుడు ఆయస్త్రము ప్రయోగమై అందరికందు ఖర్చు చేసే నాశనమంతా చేసినతర్వాత దానిలోనుండి మిగిలిన పైభాగాలను ఇంగ్లీషువారు పరీక్షించినారు, ఆదంతా పరిశోధించి వారిటుల తెలుపుచున్నారు.

అది గంటకు ౩౦౦౦ మైళ్ళకంటే మించినవేగంలో అంతరిక్షములో ఎగిరిపోతుంది. దానిలో ౨౦౦౦ పౌండ్లబరువు మారణపుమందుంటుండును, దానిబరువు ౧౨ టన్నులు. ఇప్పుడు దాన్ని హాలెండులో ఏమూలనుండో వదలుతున్నారు. ౨౦౦ మైళ్ళదూరంనుండి వచ్చి ఇంగ్లండులోపడుతుంది. ఆ ౨౦౦ మైళ్లు ప్రయాణముచేయుటకు దానికి ౫ నిముషాలే పట్టుతుంది. అది చాల అదుగులపొడవుది. దాని ఆవరణము ఆయుదున్నర అడుగులు. దానికోన వాడిగా కొంగానుండును. అదిగాలిలో ప్రయాణం చేసేఅప్పుడు ధ్వని కలిగించదు. అది పట్టున కిందికి వచ్చినప్పుడే పిడుగువలె ధ్వనిస్తది. అది ఆకాశంలో ౬౦ మైళ్ళకంటే యెత్తునకంలో ప్రయాణంచేస్తది. అది యెక్కడుపడునో అపడే సమయంలో అంతరిక్షమునుండి ప్రచండవేగంతో క్రిందికి వచ్చుటచేత ఎర్రని గోళముగా క్రిందికి పడును.

హిట్లరు సిద్ధంచేయించిన యీమారణాస్త్రాన్ని గూర్చి ఒక ఇంగ్లీషు సైన్సువేత్త యిట్లన్నాడు— ఇది చాలా కొత్తవిషయాలకు దారితీయును. అంతరిక్షంలో ౩౦ మైళ్ళయెత్తులో ఇదివరకు ప్రపంచములోని యేవస్తువున్నూ పోయియుండలేదు— కొన్నిరోజుల క్రిందట మనిషిలేకుండా గ్యాసునింపి ఎగురవేసిన బెలూనొకటి ౨౩ మైళ్ళ యెత్తుకు పోయియుండెను ఇప్పటిదాకా ౩౦ మైళ్లు పోతున్నది అంతకంటె యెత్తులో కొత్తరకపు గ్యాసులున్నవని శాస్త్రవేత్తలన్నియయు ఇక మీదట నాశరింపవచ్చును.

ఈ అస్త్రము ఒక క్షణానికి ౧ మైలువేగములో ప్రయాణముగుచున్నది— ప్రపంచములో ఆకర్షణశక్తిని అతిక్రమించి లోకాంతరాలకు చంద్రాదిగ్రహ లోకాలకు పోవ్వవలెనంటే ఒక్కక్షణానికి (౬.౯౩) ఇంచుమించు ౭మైళ్ళవేగముతో పోవలెను. అప్పుడుభూమి ఆకర్షణ క్రిందికి లాగజాలదు ఇకపోతే ఆదేపోత, హిట్లరు అట్టి యంత్రాన్ని కనిపెట్టి ఈలోకాన్ని కనక చంద్రాదిలోకాలకు వెళ్లిపోతే చాలా అనుగ్రహముగా ఉండును.

సాంగ్లీ ప్రజల కోరిక

దక్కన్ సంస్థానాల కార్యకర్త పరిషత్తు సాంగ్లీ సంస్థానానికి సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం కావలెనని నిర్ణయించిరి

అపూర్వ తరుణము! త్వరపడుడు!!

భూమివేలము

౧౯ బహిమన్ ౧౩౫౪ ఫ. (౫వ మొహరం ౬౪) శుక్రవారముసాయంకాలము ౫గంటలకు హైదరాబాదునగరమున హల్కా (౭) బర్కత్ పూర, తుల్జాభవన్ ధర్మశాల కాచీగూడా స్టేషనుల సమీపమున నం ౧౫౬/౪౯ ౫౧౫ ౭౭ చదరపు గజము వైశాల్యముగల భూమి వేలము వేయబడును దీనికిమూడు వైపుల బంగళాలున్నూ ఒకవైపు రోడ్డు, గోడ, ఐచ్ఛేపోవేగేటు ఉన్నది. దీని యజమానులైన రాయ్‌బర్కత్ రాయ్ సూబేదార్ గారు పై తారీఖున ధరనిబంధనలు లేకుండా సేబారా హర్రాజు చేయుదురు. ఈప్రదేశములో యిటువంటి భూమిపడేపడే దొరుకుట దుర్లభము చాలామంచి తరుణము.

గఫూర్ అండ్ సన్సు

అక్షనర్స్, కమిషన్ ఏజంట్సు
చెత్తబజార్, సలహెబిల్డింగ్
హైదరాబాద్

ఆరంభ శూరత్వం

క్రపసబ్జత

ఆ్రూరు తా॥ భువనగిరిలోనిది స్థానిక ప్రముఖులు ఉద్దేశములో గ్రంథాలయము స్థాపించవలెనని పట్టుబట్టి శ్రీకృష్ణ రాయబారము అను నాటక ప్రదర్శనము గావించి దానిలో వచ్చు ఆదాయముతో శ్రీ చెన్నకేశవాంధ్ర గ్రంథాలయమును స్థాపించిరి. ౩ ఆబాన్ ౧౩౫౩ నాడు ప్రారంభోత్సవము శ్రీ వీనగు రాజిరెడ్డి అక్కకూరుగారి అధ్యర్యములో జరిపిరి— ఆంధ్రమహాసభ నాయకులు కొందరు సభలో పాల్గొనిరి. సభ దిగ్విజయముగా జరిగెను. దాదాపు(౧౪౦౦)రూపాయల చందాలు గూడ చేసిరి కాని చందాలు వసూలుచేసిన మహానుభావులెవరు లేరు. గ్రంథాలయ కార్యదర్శి శ్రీ వెంకటకృష్ణారావు జమీందారుగారు వీరు తమ స్వంత భూమిని గ్రంథాలయమునకు విరాళముగానిచ్చిరి. తిరిగి వేలు ఖర్చులో కొన్ని దాన రూపకముగా కొన్ని పుస్తకములు దాదాపు (౪౦౦)వరకు జమ కూర్చిరి. రెండు టీర్వాలుగూడ నొసగిరి. కాని కార్యకర్తలలో వ్యతిరేక భావాలు చెలరేగినవి అంతటితో గ్రంథాలయానికి పురిటిలోనే దోషాలు అంకురించినవి— ఇప్పుడు గ్రంథాలయము టీర్వాల నుండి తనట్టి అలంకరించిచిది, (౨౦౦)పుస్తకములే మిగిలినవి. తక్కిన్నావి సభ్యుల గృహాల గూళ్లలో చేరినవి; శ్రీకార్యదర్శిగారికి చేయూత నొసగువారు గ్రామములో ఎవరూలేరు. పురజనులు ఉన్నత ఉద్యోగులయ్యు, విద్యావంతులయ్యు, విద్యాసంస్థపై నిరాదరణ చూపుట కడుశోచనీయము. ఆంధ్రులు కార్యారంభ శూరులనియు ఏ పనిగాని వెంకొల్పి తదుపరి యుత్సాహాన్ని ప్రవేశపెట్టరనియు వాడుక కలదు. అట్టిలో కొత్తకి నిదర్శనముగా యీ గ్రామగ్రంథాలయ స్థాపితమునకు కృషిసల్పియు మానము దాల్చుట యీ మాట్య సూచనముగా తలంచుట కవలసినాయెను

హబ్బే డబ్బా

రిజిష్టర్ సర్కార్ అలీ నెం ౮౫

పిల్లల మొగుళ్ళరోగము లేక దగ్గు జ్వరము. కడుపునొప్పి మలబద్ధకము ఉబ్బసము నిమోనియా ఏరియు పిల్లల అన్నివిధములైన వ్యాధులకు రామబాణము వంటిది.

౬౪ మాత్రల వెల ౧ రూపాయి
౧౨ మాత్రల వెల ౪ అణాలు
వాడే రీతితో దొరకును

ప్రతి గ్రామములో

ఏజంట్లు అవసరము

మీరు తొందరగా దరఖాస్తుఇచ్చిన యెడల చాలాక్షమీషను ఇవ్వబడును

దేశీ దవాఖానా

ఫోన్ నెం ౨౯౭౪
మోజంజాహీ మార్కెటు వద్ద
హైదరాబాదు - దక్కన్

ప్రకటన

ఇందుమూలముగా అందరకు తెలియజేయుట ఏమనగా, నాకు పుత్రసంతానము లేనందువల్ల మాగ్రామవాస్తవ్యుడును సగోత్రికుడును అయిన శ్రీఅట్ల వెంకట రెడ్డిగారి కుమారుడు సుధాకర రెడ్డిని యీతారణ సం. మార్గశిరబ౭లు (౮౩బహిమన్ ౧౩౫౪ ఫ) రోజున హిందూశాస్త్రోక్తముగా దత్తు తీసుకొనియున్నాను. ఈశుభ సమయమున శ్రీదొంతి గోపాలరెడ్డి దేశాయి తాండ్ర రాజరెడ్డి, మల్లారెడ్డిసీతారాం రెడ్డి; దే॥పోసానుపల్లి, కొమ్మెడ కృష్ణారెడ్డి దే॥షామీర్ పేటగూడ వెంకటారెడ్డి వెంకటాపురం తూప్రాన్ నారసింహారెడ్డి, కొండాపురం నారాయణ రెడ్డి గూడ వెంకట్రామా రెడ్డి, రాజారెడ్డి, గోపాలరెడ్డి, దే॥ యిటుక్యాల పల్లె గురువన్నపేట గార్లున్ను, యింక బంధుమిత్రులు, బ్రాహ్మణులు, పురజనులు దయచేసి పిల్లవాని నాశీర్వదించి నా కానందమును చేకూర్చిరి.

యిట్లు
అట్ల రామకృష్ణా రెడ్డి దేశముఖ్
మ॥బేగంపేట తా॥సిద్ధిపేట

సన్‌లైట్ సబ్బును పుడకపెట్టు పనివాడు జవాబు చెప్పుచున్నాడు . . .

"సన్‌లైట్ సబ్బుయొక్క నురుగు బట్టలకు వేసిన అది మీరు చేయవలసిన పనిని మీ కొరకు కష్టము లేక చేయుట నిజము. ఆ నురుగు మురికి గుడ్డలనుండి మురికిని తీయగల శక్తి పొంది యుండుటచే దానివి స్వయముగా శుభ్రపరచు నురుగని చెప్పబడు చున్నది. మన సోప్ శాస్త్రజ్ఞులు దానిలో "స్వయముగా పనిచేయు శక్తి" యున్నదని చెప్పుచున్నారు. ఈ శక్తి గలిగిన సబ్బు మైలను అంటిన వెంటనే దానిని బాగుగా పట్టుకొను చున్నది. మీరు సన్‌లైట్ నురుగు బట్టయంతయు బాగుగా వ్యాపించి యున్నదా యని చూడవలెను. పిమ్మట నురుగును బాగుగా నీటిలో కడిగిన దానితో మురికియు పోవుచున్నది."

సన్‌లైట్ సోప్

స్వయముగా పనిచేయు నురుగుగలది

ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది

S. 65-33 TL — లివర్ బ్రదర్సుచే తయారు చేయబడినది

వైద్యుడు

లేనపు డెవరు సహాయపడుదురు?

కుటుంబరక్షణి

వివిధములగు ఇరువది ఔషధములుగల

సంజీవనీ పేటిక!

జలుబు, జ్వరము, అజీర్ణము, మలబద్ధము, పిల్లల మొగుళ్ళ రోగము, దగ్గు, శ్వాస, మొదలగు ఉపద్రవములకు కావలసిన ఔషధములిందు గలవు. వాని ఉపయోగమును దెలుపు పుస్తకముగూడా దీని వెంటనుండును.

వెల పోస్టేజిగాక రు. ౧౦-౦-౦

శాస్త్రీయములగు సమస్త ఔషధములు
ఆసవారిష్టములు మా వద్ద సిద్ధముగును,

ఏజంట్లు కావలెను

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసి

లిమిటెడు;
సుల్తానుబజారు, హైదరాబాదు-దక్కన్

ప్రాణనాథ ఫార్మసీ

పిదర్-సు ఖారిణి (స్త్రీలకు ఋతుసంబంధ) — ముసుంచు మెరుపువంటి తెలుపు, ఎరుపు, పచ్చని ప్రదర సంబంధములకును రామబాణము. నూతనమే కాక పురాతనవ్యాధినికూడ గ్యారంటీగ కుదుర్చును— పైమందును ఒకసారివాడిన మీరేగుణము తెలియగలరు. వెల రూ. 2-8-0

పుష్టి సుధా — స్వాప్నములో లేక స్వప్నములో వీర్యము పోవుచున్నచో సీచూర్ణము దానిని గట్టిపరచి శక్తి కలుగజేయును. ఎటువంటి పలచని ధాతువునుకూడ కుదిర్చి గట్టిగా జేయును సంభోగ సామర్థ్యము లేనివారికి యిది అమృతమువంటిది. వెల రూ. 2-8-0

సోజాక్ శత్రు — శగరోగమను భయంకరవ్యాధి దేహమును చెరిపి మూత్రమలో మంట ఎరుపు తెలుపుకగలను గ్యారంటీగా బాగుచేయబడును. వెల రూ 2-8-0

ఏజంట్లకు మందులకు యీ క్రింది అడ్రసుకు వ్రాయుండి ఏడిమందులు అన్నిచోట్ల దొరుకును
హోల్ ఏజంట్లు—

నలినీకాంత్ అండ్ బ్రదర్సు

3199 పాతజెయిలురోడ్డు, సికిందరాబాదు - దక్కన్-
ఏజంట్లు— కె. పుల్లయ్య, యం. రాములు, మహాబూబునగరము

మా సేవకై మాత్రమే

దినదినము సపయోగమగు కావలసిన ఔషధములు
ఒకొకటి అణా ప్యాకెట్లలో
హైదరాబాదు నగరమునందున్న చోట్లకు సప్లయి చేయుటకై అతి శీఘ్రముగా ప్రయత్నము జరుగుచున్నది. అవసరమయినప్పుడు మీ మహల్లాయందలి దుకాణములలో అడుగండి.

జె. అండ్ జె. డిషేన్

కెమిస్ట్స్
హైద్రాబాదు దక్కన్



Khan and Son

చందా వివరాలు
[illegible]

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 19 — No 62 Published on every Monday and Thursday. Hyderabad-Dn. 16—12—1944

శుభ మస్తు
నిజాం రాష్ట్ర

ఆంధ్రసారస్వత పరిషత్తు

దక్షిణ హైదరాబాదు
ద్వితీయ మహాసభ — ఓరుగల్లు
కార్యక్రమము

తారణ శుక్లపుష్య [illegible] ౩౦ డిసెంబరు [illegible] గురు శుక్ర శనివారములలో [illegible] శ్రీ [illegible] రాజేశ్వరరావు బి.ఏ.ఎల్ ఎల్ గృహావరణములో జరుగును.

మొదటిదినము — [illegible] గురువారము

[illegible]

మధ్యాహ్నము ౧౦౩ నుండి ౫ వరకు.

సాహిత్యశాఖా సమావేశము

అధ్యక్షులు — [illegible]
కార్యదర్శి — [illegible]
సాయంకాలము ౫-౩౦ను-౭-౩౦ల వరకు.

మహాసభ

[illegible]

రెండవ దినము — [illegible] శుక్రవారము

ఉదయము — [illegible] వరకు —

కవిసమ్మేళనము — ఓరుగల్లుకోటలో!

అధ్యక్షులు — [illegible]
కార్యదర్శి [illegible]
మధ్యాహ్నము [illegible] వరకు

చరిత్రశాఖా సమావేశము

అధ్యక్షులు శ్రీ [illegible]
కార్యదర్శి శ్రీ [illegible]
సాయంకాలము [illegible] వరకు —

మహాసభ

[illegible]

"ఉస్మానిస్తాన్"

[illegible] తెనుగుపత్రికా సంపాదకులు [illegible] వ్రాసినారు.

"హైదరాబాదు రాష్ట్ర ప్రజల [illegible] ప్రభుత్వం [illegible] సంకల్పం [illegible] ఒక మహాసభలో "మహానిజాం" అని [illegible]

[illegible] ఆనంద దాయకమైనది.

[illegible] "ఉస్మానిస్తాన్" అని [illegible] కోరుతున్నాము."

ఆంధ్రవిద్యార్థి విజ్ఞాన సమితి

కళా ప్రదర్శనం

[illegible]

[illegible]

కోమటిపల్లి

[illegible]

[illegible]

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము
కార్యస్థానము మార్పు

[illegible]

పా. నాగభూషణం
కార్యదర్శి

కల్హారు హాలీ మారకం

[illegible]	... ...	[illegible]
అమృతం	... ...	[illegible]

పరిషత్తు శాఖల అంతరంగిక సమావేశము
మధ్యాహ్నము ౧౦ ౩ నుండి ౫ వరకు

విజ్ఞాన శాఖా సమావేశము

అధ్యక్షులు — [illegible]
కార్యదర్శి — [illegible]
సాయంకాలము ౧౦ ౫-౩౦ నుండి ౯ వరకు

మహాసభ

[illegible]

బి. వెం. శేషయ్య,
కాశీనాధుని నాగేశ్వరరావుగారు,
[illegible]

[illegible]

విజయ వెంకట శేషయ్యంగార్, కార్యదర్శి

ప్రాంతీయ [illegible] కావలెను

[illegible] కావలెను. [illegible]

[illegible]

మేనేజరు
గోలకొండ పత్రికాలయం

వార్తా సంగ్రహం

[illegible]

...

[illegible]

మిరజ్ ప్రజామండలి సభ

[illegible]